# ఔటర్ బయట మరో రింగ్‌రోడ్డు



18 మండలాలతో విస్తరిస్తున్న హెచ్ఎండీఏ ప్రాంతం

- రాజధాని చుట్టూ 13 పట్టణాల అభివృద్ధి
- 60% భూమి పర్యావరణ పరిరక్షణకే
- ఆరువేల చ.కి.మీ.తో మాస్టర్‌ప్లాన్
- ముసాయిదాకు ముఖ్యమంత్రి ఆమోదం

హైదరాబాద్ - న్యూస్‌టుడే

హైదరాబాద్ మహానగరం చుట్టూ మరో రింగ్ రోడ్డు రానుంది. ఇప్పటికే 158 కిలోమీటర్ బాహ్య వలయ రహదారి(ఔటర్ రింగ్‌రోడ్) నిర్మాణం జరుగుతుండగా, ఐదు జిల్లాల్లో విస్తరించిన మహా నగరాభివృద్ధి సంస్థ(హెచ్ఎండీఏ) సరిహద్దు ప్రాంతాల్ని కలుపుతూ ప్రాంతీయ రింగ్‌రోడ్డు రానుంది. విస్తరించిన శివారు ప్రాంతాల అభివృద్ధికి రూపొందిస్తున్న మాస్టర్ ప్లాన్‌లో ఈ కీలక ప్రతిపాదన చేర్చారు. నగరంపై ఒత్తిడి తగ్గించేందుకు అభివృద్ధి వికేంద్రీకరణ, రవాణా సదుపాయాల్ని మెరుగుపర్చేందుకు కొత్త రోడ్లు, పర్యావరణ పరిరక్షణ, పట్టణ సేద్యానికి ప్రోత్సాహం, పారిశ్రామిక ప్రాంతాల విస్తరణ అంశాలున్నాయి.

**ఎక్కడపడితే అక్కడ ఇల్లు కట్టనీయరు!**

2031 నాటికి పెరిగే జనాభా, (మిగతా 2లో)


తేమ పేరుతో దగా 10లో

పార్టీ జెండాతోనే ఉద్యమం 11లో

పదో తరగతి ఫలితాలు నేడు 11లో

భూపందేరాలపై త్వరలో సభాసంఘం 16లో